ప్రజాశక్తి
శనివారం 22 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

తీవ్ర ఉద్రిక్తత

చొక్కా విప్పి.. నిరసన తెలుపుతున్న మంత్రి సురేష్

గాయపడ్డ వైసిపి కార్యకర్తలు

- చంద్రబాబు రాకను వ్యతిరేకిస్తూ.. నల్ల జెండాలతో వైసిపి శ్రేణుల నిరసన
- భారీగా మొహరించిన టిడిపి శ్రేణులు
- రాళ్లు, కర్రలు విసురుకున్న రెండు గ్రూపులు
- ఇద్దరు వైసిపి కార్యకర్తలకు, చంద్రబాబు సెక్యూరిటీ ఆఫీసర్‌కు గాయాలు
- మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయం వద్ద యుద్ధ వాతావరణం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో యర్రగొండపాలెంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. దళితులను అవమానపరిచిన చంద్రబాబునాయుడు దళిత నియోజకవర్గంలో పర్యటించడానికి వీల్లేదంటూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైసిపి దళిత నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి క్యాంపు ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకొనేందుకు యత్నించగా పోలీసులు వారిని నిలువరించారు. ఈ నేపథ్యంలో రెండు గ్రూపుల్లోకి కార్యకర్తలు రాళ్లు, కర్రలు విసురుకోవడంతో ఇద్దరు వైసిపి కార్యకర్తలకు, చంద్రబాబు సెక్యూరిటీలో ఎన్ఎస్‌జి కమాండెంట్‌కు గాయాలయ్యాయి. మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద యుద్ధ వాతావరణం నెలకొంది.

యర్రగొండపాలెంలో చంద్రబాబు పర్యటను వ్యతిరేకిస్తూ.. మంత్రి సురేష్ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు ప్లకార్డులు, నల్ల జెండాలు, బెలూన్‌లు పట్టుకొని.. మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డుపై ఒకవైపు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ చొక్కా విప్పి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఎవరైనా దళితులుగా పుట్టాలనుకుంటారా?' అంటూ గతంలో చంద్రబాబు దళితజాతిని హీనంగా ▶ 2లో

గాయపడ్డ సెక్యూరిటీ ఆఫీసర్‌ను పరామర్శిస్తున్న చంద్రబాబు

మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ

ప్రచారభేరిలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ నాయకులు

రేపల్లెలో వామపక్షాల ప్రచారభేరి ▲ 6లో

వడగండ్ల వాన

- భారీగా ఈదురుగాలులు
- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- ఫ్లెక్సీలు పడి చిరు వ్యాపారులకు నష్టం

మార్కాపురంలో గడియార స్తంభం సెంటర్‌లో నేలకొరిగిన ఫ్లెక్సీలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ ఈదురుగాలు లకు పట్టణంలోని చాలాచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు, ఫ్లెక్సీలు నేలకొరిగాయి. గడియార స్తంభం సెంటర్లోని పూల పండ్ల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు గాలులు కారణంగా నేలకొరగడంతో సుమారు 40 వేల రూపాయల వరకు పూలు, పండ్ల వ్యాపారులకు నష్టం వాటిల్లింది. పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా వీచిన గాలులకు అవి కిందపడ్డాయి. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. పలుచోట్ల చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ వైర్లపై పడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

కొమరోలు: కొమరోలులో శుక్రవారం ఈదురుగాలులతో పాటు వడగండ్ల వాన కురిసింది. ఈదురుగాలుల కారణంగా మండల పరిధిలోని ద్వారకచర్ల పోసుపల్లెలో విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకొరిగాయి.

కంభం రూరల్: కంభం పట్టణంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం కొద్దిసేపు పడింది. ఈదురుగాలులు వీచాయి. ఈదురుగాలులకు కొన్ని చోట్ల ఫ్లెక్సీలు నేలకొరిగాయి.

తీవ్ర ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడారని, చంద్రబాబు కుమారుడు లోకేష్ కూడా స్వయాన అంబేద్కర్ జయంతి రోజునే 'దళితులు ఏమి పీకుతారు?' అనడం దళిత జాతిని అవమానించమేనన్నారు. దళిత జాతిని హీనంగా చూసిన చంద్రబాబుకు, లోకేష్‌కు యర్రగొండపాలెంలో పర్యటించే అర్హత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు చంద్రబాబు నాయుడును అడ్డుకుంటారేమోనని భారీ సంఖ్యలో మంత్రి క్యాంపు ఆఫీస్ దగ్గర్లోకి వెళ్లారు. అయితే పోలీసులు వారిని నిలువరించారు. చంద్రబాబు కాన్వాయ్ సాయంత్రం 6:30 గంటల సమయంలో యర్రగొండపాలెం దరిదాపుల్లోకి వచ్చారు. సరిగ్గా మంత్రి కార్యాలయం దగ్గరకు వచ్చే సరికి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వైసిపి శ్రేణులు 'గో బ్యాక్ చంద్రబాబు నాయుడు' అంటూ నినాదాలు చేశారు. జెండాలు ఊపడం, బెలూన్‌లు వదలడం లాంటివి చేశారు. చంద్రబాబు రోడ్డు షోను వ్యతిరేకిస్తూ దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే టిడిపి శ్రేణులు కూడా వారి ప్రయత్నాలను తిప్పి కొట్టారు. టిడిపి జెండాలు ఊపుతూ జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ కదిలారు. ఈ క్రమంలో నిరసన కారులు చంద్రబాబు వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని నియంత్రించారు. చంద్రబాబు కార్లో నుంచి లేచి నిలబడి మంత్రి సురేష్ ఇంటి ముందు మాట్లాడుతూ ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని వైసిపి శ్రేణులను హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రెండు గ్రూపుల్లోని కార్యకర్తలు జెండాలు, రాళ్ళు విసురుకున్నారు. దీంతో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. ఇద్దరు వైసిపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. చంద్రబాబు సెక్యూరిటీలో ఎన్‌ఎస్‌జి కమాండెంట్ సంతోష్‌కుమార్ గాయపడ్డారు. పోలీసులు అప్రమత్తమై ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కాన్వాయ్‌ను అక్కడి నుంచి పంపించారు. వైసిపి కార్యకర్తలను అక్కడి నుంచి ఎందుకు పంపలేదని పోలీసులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా చంద్రబాబు యర్రగొండపాలెం పర్యటనలో భాగంగా వైసిపి శ్రేణులు ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎన్‌ఎస్‌జి అప్రమత్తమైంది. చంద్రబాబుకు అదనపు బందోబస్తు ఏర్పాటు చేసింది.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని పేద ముస్లింలకు టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సహాయ సహకారాలతో మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. 4వ డివిజన్ ఇస్లాంపేట కృష్ణ థియేటర్ వద్ద మైనార్టీ ముస్లిం సోదరులకు దామచర్ల జనార్దన్‌రావు సతీమణి నాగ సత్యలత రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కపిల్ బాషా, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, షేక్ కరీముల్లా, షేక్ అమల్లా, చుండి శ్యామ్, షేక్ అల్లాభక్ష్, రమేష్, నిడమానూరి పావని, షేక్ కాలీషా వలి పాల్గొన్నారు. **శింగరాయకొండ :** రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు శుక్రవారం రంజాన్ తోఫా అందజేశారు. శింగరాయకొండ ఎఎస్ఐ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీ వాసులకు రంజాన్ తోఫా అందజేశారు.

ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల

ప్రజాశక్తి-దర్శి

దర్శి నగరపంచాయతీ పరిధిలోని శివరాజ్‌నగర్‌లో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో పాటకచ్చేరిని ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చెంచులక్ష్మి నాటకాన్ని ప్రదర్శించారు.

'వెలిగొండ'ను పూర్తి చేస్తే..

పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణ

ప్రజాశక్తి-వెలిగండ్ల

ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత రైతులు వలస కూలీలుగా మారకుండా ఉండాలంటే వెలిగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలని కనిగిరి నియోజకవర్గ, వెలిగండ్ల మండల రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మీనిగా కాశయ్య తెలిపారు. మార్కాపురంలో చంద్రబాబు నాయుడు నిర్వహించిన రైతుల ఆత్మీయ సమ్మేళనంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి ప్రాంతం మెట్ట ప్రాంతం కాబట్టి సరైన వర్షాపాతం నమోదు కావటం లేదని, దీంతో రైతులు పంటలు పండించ లేక బెంగళూరు, బొంబాయి, హైదరాబాద్ లాంటి నగరాలలో వలస వెళ్లి కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు జిల్లాలో కొన్ని మండలాలు వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చి రైతుల జీవితాలు బాగుపడతాయన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని పిసిపల్లి మండలాన్ని కూడా వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకు రావాలని కోరారు. దీంతో స్పందించిన చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. **జరుగుమల్లి :** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మార్కాపురంలో రైతులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జరుగుమల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, గొర్రెపాటి రామయ్య చౌదరి, మండవ ప్రసాదు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎనిమిరెడ్డి రమేష్ రెడ్డి, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, కొండపి నియోజక వర్గ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణ పాల్గొన్నారు.

రైతు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి

రైతు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జరుగుమల్లి టిడిపి నాయకులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపూడి

స్థానిక బస్టాండ్ సెంటర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపిపి వాకా వెంకటరెడ్డి, తహశీల్దారు జగదీశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్ర నిర్వహణ దాత వైసిపి సీనియర్ నాయకులు ఇనుకొల్లు కోటిరెడ్డిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలంలోని ప్రతి గ్రామంలో ఈవిధంగానే దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం డి. బాబూరావు, ఎఇ రామక్రిష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కె. ఇజ్రాయిల్, సర్పంచ్ కదిరి భాస్కరరావు, వైసిపి నాయకులు తూగుట్ల నరసారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, టైపిస్టు షేక్ బాషా, విద్యుత్ లైన్‌ఇన్‌స్పెక్టరు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **దొనకొండ:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ తరుపున ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిపిఒ జివి. నారాయణరెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, ఎంపిపి బొరిగొర్ల ఉషామురళీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మజ్జిగ, ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వి.వసంతరావు నాయక్, ఇఒఆర్‌డి ఎస్.డేవిడ్, జడ్‌పిటిసి సుధాకర్, కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి, బొందల రాజు, భట్టు వెంకటేశ్వర్లు, గురవయ్య, పాకనాటి దానం, కె.రామారావు పాల్గొన్నారు.

మర్రిపూడిలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి వెంకటరెడ్డి

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

పారిశుధ్య కార్మికుల ఆందోళన

పామూరు : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలను బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి కొమ్ములపాటి మాల్యాద్రి డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ క్లాప్ మిత్రులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులు విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. నలుగురు కార్మికులకు రూ. 1.44 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. తొలగించిన ఏడుగురు కార్మికులను విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో షేక్ ఖాసిం సాహెబ్, బాలచెన్నయ్య, కె.శంకర్, సుజాత పాల్గొన్నారు.

మొక్కలకు నిప్పంటించిన దుండగుడు.. ?

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో మండల పరిధిలోని ఈదుమూడి జిల్లాపరిషత్ హైస్కూల్‌లోని పచ్చనిచెట్లు శుక్రవారం దగ్ధమయ్యాయి. గ్రామం, హైస్కూల్ ఆవరణలో మనం-మనఊరు, మనఈదుమూడి అనే స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో కడియం నుంచి మొక్కలు తెప్పించి నాటి వాటిని సరంక్షించారు. ప్రస్తుతం అవి పెద్దవి అయి నీడను ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామంలోరని ఆరోగ్య కంపౌడరుగా పనిచేస్తున్న పెనిగండ్ల విజయ్‌కుమార్ అనేవ్యక్తి మొక్కలకు నిప్పుపెట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పచ్చని మొక్కలకు నిప్పంటించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

హైస్కూల్‌లోని పచ్చని చెట్లకు నిప్పంటించిన విషయం గురించి గ్రామస్తులు మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కనకరావు ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, డిఒకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలపై తీసుకోవాలని కనకరావు అధికారులను కోరారు.

COURT NOTICE

IN THE COURT OF FAMILY JUDGE (VIII-ADDL. D. J.): ONGOLE.

I.A. 185 /2023 & I.A. 184/2023 in O.S. 58/2018

Thanneeru Kotamma (Died) & others ....Petitioners/Plaintiffs.

Vs.

Nalamalapu Subba Reddy & others ....Respdts/Defendants.

To
Bommineni Anjaneya Prasad,
S/o. Venkata Subbaiah, Real Estate, D. No. 7-262-7, Sujatha Nagar, Ongole.

Whereas the above named petitioners has made petitions to the above named court for the relief claimed in their favour and the said petitions posted for your appearance and objections on 10-05-2023. Hence if any objections that you have, are hereby directed to appear at 10.30 A.M. to state before the Hon'ble Court. Or else the matters will be decided in your absence ex-partely.

Place: Ongole,
Date:18-4-2023.

// BY ORDER OF COURT //.
DEVARAPALLI SUBBA REDDY,
METTA VENKA REDDY,
Advocates for Petitioners/Plffs
ONGOLE.

COURT NOTICE

IN THE COURT OF FAMILY JUDGE (VIII-ADDL. D. J.): ONGOLE.

I.A. 186/2023 & I.A. 187/2023 in O.S.59/2018.

Neelam Venkateswarlu, (Died) & others .....Petitioners/ Plaintiffs.

Vs.

Nalamalapu Subba Reddy & others ......Respdts/Defendants.

To
Bommineni Anjaneya Prasad,
S/o. Venkata Subbaiah, Real Estate,
D. No. 7-262-7, Sujatha Nagar, Ongole.

Whereas the above named petitioners has made petitions to the above named court for the relief claimed in their favour and the said petitions posted for your appearance and objections on 10-05-2023. Hence if any objections that you have, are hereby directed to appear at 10.30 A.M. to state before the Hon'ble Court. Or else the matters will be decided in your absence ex-partely.

Place: Ongole,
Date:18-4-2023.

// BY ORDER OF COURT //.
DEVARAPALLI SUBBA REDDY,
METTA VENKA REDDY,
Advocates for Petitioners/Plffs
ONGOLE.

IN THE COURT OF THE MVACT CUM II TH ADDL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
M.V.O.P.No. 1114 of 2021

Between:
Shaik Julfin
.... Petitioner
AND
Shaik Nazeer and other
... Respondents

To,
Shaik Nazeer, S/o. Nayab Rasool,
age : Major, Occ: Business,
R/o. 2-377, Rachurivari Street,
Pamur, Prakasham District A.P.

Please take notice that the petitioner had filed the above case for grant of compensation for the injuries sustained by her in a motor vehicle Accident Which Occured on 13-08-2020 under the limits of P.S. Kuanigiri.

The above case is posted to 13-06-2023 at 10.30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on Specified date and time either in person or through an Advocate, else the case will be decided Exparte.

(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D. VENKAT RAMANA
Advocates
Counsels for the Petitioner
Office : Flat No. 212, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad-500036
Cell: 9848052455, 9848051707.

రాజమండ్రి టు కేరళ

- మార్టూరు వద్ద పట్టుబడిన గంజాయి తరలిస్తున్న కారు
- సినీ ఫక్కీలో వెంబడించి పట్టుకున్న పోలీసులు
- 140 కేజీల గంజాయి, రెండు కార్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన బాపట్ల డిఎస్‌పి శ్రీనివాస్

వివరాలు వెల్లడిస్తున్న బాపట్ల డిఎస్‌పి శ్రీనివాస్, స్వాధీనం చేసుకున్న రెండు కార్లతో పోలీసులు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందితులను బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద మార్టూరు సిఐ షేక్ థెరిసా ఫిరోజ్, ఎస్ఐ కోడూరి కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు సినీఫక్కీలో వెంటాడి పట్టుకున్నారు. కారులోని రూ.4.50 లక్షల విలువైన 140 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని కేరళ రాష్ట్రం మలప్పురం జిల్లాకు చెందిన మొయిద్దీన్ కుట్టి, సుధీష్ కోరనాథ్ అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. బాపట్ల డీఎస్పీ అతిన శ్రీనివాస్ గురువారం మార్టూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం.. జిల్లా పరిధిలో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిపై బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో మార్టూరు సమీపంలోని బొల్లపల్లి టోల్‌ప్లాజా వద్ద మార్టూరు సీఐ షేక్ థెరిసా ఫిరోజ్, ఎస్ఐ కోడూరి కమలాకర్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో చిలకలూరిపేట నుంచి ఒంగోలు వైపు అతివేగంగా వెళ్తున్న కారు పోలీసులను గమనించి వెంటనే ఒక్కసారిగా వెనక్కి తిప్పుకొని తిరిగి డేగరమూడి వైపు పారిపోవడానికి ప్రయత్నించారు. సిఐ ఆదేశాలతో ఎస్ఐ కమలాకర్ తమ సిబ్బందితో ఆ కారును తమ వాహనంతో వెంబడించారు. ఇది జరిగిన కొద్దిసేపటికి మరొక కారుని పోలీసులు ఆపడానికి ప్రయత్నించగా ఆ వాహన డ్రైవర్ పోలీసులను చూసి అక్కడ నుంచి ఉడాయించాడు. అప్రమత్తమైన సీఐ ఫిరోజ్ ఆ కారును వెంబడించి అందులో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని అందులోని 40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముందు పోలీసులను చూసి పరారయిన కారు కోసం గాలించగా డేగరముడి సమీపంలో ఆ కారుని అక్కడ వదిలేసి నిందితులు పారిపోయినట్లు గుర్తించారు. ఆగిఉన్న కారులో 100 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. కేరళ రాష్ట్రంలో డ్రైవర్లుగా పనిచేస్తున్న ఇద్దరు నిందితులు గంజాయి వ్యాపారం చేసి డబ్బులు సంపాదించాలనే ఆశతో కేరళ రాష్ట్రంలో రెండు కారులు బాడుగకు తీసుకొని రాజమండ్రి నుంచి కేరళకు గంజాయి తరలిస్తుండగా పట్టుబడినట్లు డీఎస్పీ తెలిపారు.

సిబ్బందిని అభినందించిన ఎస్పీ

బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద గంజాయి తరలిస్తున్న అక్రమదారులను బాపట్ల డీఎస్పీ ఏ శ్రీనివాస్ పర్యవేక్షణలో అత్యంత చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న మార్టూరు సీఐ షేక్ థెరిసా ఫిరోజ్, ఎస్ఐ కోడూరి కమలాకర్, ఏఎస్ఐ షేక్ సైదా, హెడ్‌కానిస్టేబుల్ పివి సుబ్బారావు, ఉప్పుగండ్ల కోటేశ్వరరావు, ప్రసాద్, పీసీలు నరేంద్ర, రాజేష్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందించారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు: ఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

హత్య కేసులో స్వల్పవ్యవధిలో నిందితుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. శుక్రవారం స్దానిక ఎస్‌పి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆమె తెలిపిన వివరాలిలా ఉన్నాయి..ి ఈ నెల 13వ తేదీన కొండేపిలోని ప్రభుత్వ వైన్‌షాప్ వద్ద వాచ్‌మెన్ సంగన సుబ్బారెడ్డిని గడ్డపారతో పొడిచి హత్య చేసిన ఉదంతంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. కొండపి మండలం, ముక్కోడిపాలెం గ్రామం, గడియారం వారి కండ్రికకు చెందిన కడియం హనుమంతరావు హత్య చేసినట్లు వెల్లడైందన్నారు. 13వ తేదీ రాత్రి సమయంలో మద్యం సేవించిన హనుమంతరావు మరలా మద్యం కావాలని వాచ్‌మెన్‌ను అడిగాడు. అయితే దుకాణం మూసివేశామని, రేపు రావాలని చెప్పాడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీనితో హనుమంతరావు అతడిపై కక్ష పెంచుకొని చంపుతానని బెదిరించాడన్నారు. అతడు అన్నవిధంగానే రాత్రి ఒంటిగంట సమయంలో గడ్డపారతో వాచ్‌మెన్ తలపై మోది, గడ్డపారతో పొడిచి హత్య చేసి పారిపోయాడన్నారు. దీంతో మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి నిందితుడిని శుక్రవారం కొండపి జార్లపాలెం మధ్య అరెస్టు చేసినట్లు తెలిపారు. హత్య కేసును ఛేదించడంలో ప్రతిభ కనపరచిన సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. ఈ సమావేశంలో దర్శి డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి, సిఐ శ్రీనివాసరావు, ఎస్‌పి రమణయ్య పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

నాయీబ్రాహ్మణులకు జగన్ పెద్దపీట

ప్రజాశక్తి-చీరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు పెద్దపీట వేశారని డాక్టర్ హైమా సుబ్బారావు అన్నారు. శుక్రవారం చీరాలలో రామకృష్ణాపురంలో డాక్టర్ హైమా సుబ్బారావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రేపు 25వ తారీఖున మంగళవారం తాడేపల్లిలో జరిగే థాంక్యూ సీఎం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కరణం వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడివలస దేవరాజు, మాచవరపు వెంకటేశ్వర్లు, ఆతిన బోసుబాబు, వల్లూరి వెంకటస్వామి, వల్లూరి శ్రీనివాస్‌రావు, మేడిశెట్టి సత్యనారాయణ, కొరవడ సత్యనారాయణ, కశింకోట శివ, వల్లూరి వెంకట సుబ్బారావు, పెద్దపల్లి నూకరాజు, యామర్తి బాలపున్నయ్య, మల్లవరపు కన్నయ్య, భట్టిప్రోలు శ్రీనివాస్, సతీశ్, కొమ్మూరు శ్రీనివాస్, వేటపాలెం రాజా శేకర్, ధరణికోట శ్రీనివాస్, ధరణికోట అజయ్, కొండపటురి సుబ్బారావు, కలవకూరి శంకర్, సతీష్, శరత్, చారీ, చీరాల పేరాల పట్టణ నాయకులు, సంఘీయులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీడీవో రాధాకృష్ణ, గ్రామస్తులు

నందిరాజుతోటలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్ల-కర్లపాలెం జాతీయ రహదారి మార్గంలో ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ నందిరాజుతోట బస్ షెల్టర్ వద్ద బాటసారులకు వేసవి దాహం తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాపట్ల ఎంపిడిఓ రాధాకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు వేసవికాలంలో వాహన చోదకుల సౌకర్యం కోసం రహదారుల పక్కన చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. గ్రామాల కూడలిలో కూడా ప్రజల తాగునీటి అవసరాలకు తక్షణమే ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నందిరాజుతోటలో చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన నందిరాజుతోట గ్రామానికి చెందిన పీటా వేణుగోపాల్, పలువురు గ్రామస్తులను రాధాకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పులి శరత్‌బాబు, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, మోర్ల సముద్రాలు, కరి మోహనరాజు, ప్రసాద్, బొనిగల డేవిడ్‌రాజు, పీటా భాస్కరరావు, రవీంద్రప్రసాద్, ఏమినేని శ్రీనివాసరావు, బొర్రు సుబ్బారావు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాపట్లలో పది మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలిస్తున్న దేవానందరెడ్డి

మూల్యాంకన కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

- ఏ సమస్య ఎదురైనా అధికారులకు చెప్పండి
- బాపట్లలో మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర పరీక్షల డైరెక్టర్ దేవానందరెడ్డి

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రంలో పది పరీక్షల మూల్యాంకన కేంద్రాల్లో వసతి సౌకర్యాల ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ప్రభుత్వ పరీక్షల రాష్ట్ర డైరెక్టర్ డి దేవానందరెడ్డి తెలిపారు. శుక్రవారం బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో జరుగుతున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దేవానందరెడ్డి మాట్లాడుతూ బాపట్ల మున్సిపల్ హైస్కూల్ మూల్యాంకన కేంద్రంలో అన్ని వసతులు సక్రమంగానే ఉన్నాయన్నారు. పది మూల్యాంకన విధులకు కేటాయించే ఉపాధ్యాయుల వయోపరిమితి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొనే ఉపాధ్యాయులకు మూల్యాంకన విధులకు మినహాయింపు కల్పించామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో మూల్యాంకన నిర్వహిస్తున్నామన్నారు ఉపాధ్యాయులు ఏ విధమైన మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పది పరీక్ష పేపర్ల మూల్యాంకన విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి మూల్యాంకన కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వైద్యారోగ్య శాఖను అప్రమత్తం చేశామన్నారు. పది మూల్యాంకనం సజావుగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురికావద్దన్నారు. మూల్యాంకన కేంద్రంలో ఏ చిన్న సమస్య ఎదురైనా అందుబాటులో ఉన్న విద్యాశాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. అధికారులు తక్షణమే స్పందించే విధంగా అన్ని చర్యలూ చేపట్టామన్నారు. కేంద్రాన్ని పరిశీలించిన వారిలో మూల్యాంకనం క్యాంప్ ఇన్‌ఛార్జి పి పార్వతి, బాపట్ల డిఈఓ రామారావు ఉన్నారు.

నట్టేట ముంచిన అకాల వర్షాలు

తాలు కాయలతో కుదేలవుతున్న మిర్చి రైతులు

ప్రజాశక్తి-పర్చూరు

ఇటీవల కురిసిన అకాల వర్షాల ప్రభావం మిర్చి పంటపై తీవ్రంగా కనిపిస్తోంది. పంట కోత సమయంలో వర్షాలు కురవటం వల్ల మిరపకాయలు తడిసి ముద్దయ్యాయి. కోసి ఆరబెట్టిన తర్వాత తాలుకాయలు ఎక్కువగా ఉంటున్నాయి. దీనివల్ల రెండు రకాలుగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. తాలు కాయలు ధర తక్కువగా ఉండటంతో ఆదాయం కోల్పోవటం, కల్లాల్లో ఉన్న కాయలు ఏరేందుకు కూలీల ఖర్చు అధికమవుతుంది. కూలీల కొరత వేధిస్తుంది. దొరికినా అధిక కూలి డిమాండ్ చేస్తున్నారు. వర్షానికి ముందు కోసిన మిరప కాయల్లో తాలు శాతం 6, 7 శాతం ఉండగా ప్రస్తుతం 25 నుంచి 30 శాతం ఉంటుంది. నాణ్యమైన రకం మిర్చి క్వింటా రూ.25 వేలు ఉండగా తాలుకాయ రూ.10 వేల లోపే ఉంటుంది. ఎకరాకు సరాసరి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందనుకున్నా తాలు ఎక్కువగా రావటం వల్ల 45 నుంచి 50 వేల ఆదాయం కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఎంతో కష్టపడి పండించిన పంట నోటి దగ్గరకు వచ్చే సమయంలో అకాల వర్షంతో నాణ్యత దెబ్బతిని ఆదాయాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించిందని రైతులు తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో ఖరీఫ్, రబీలో 36 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. గత ఏడాది కొత్త రకం తామర పురుగు వల్ల పంటను పీకేసి ప్రత్యామ్నాయ పంటలను వేసుకున్నారు. ఈ సంవత్సరం మాత్రం అధికంగా పురుగుమందులు చల్లి పంటను దక్కించుకునేందుకు ఖర్చు, కష్టాన్ని కూడా లెక్కచేయకుండా శ్రమించారు. మార్కెట్‌లో ధర ఆశాజనకంగా ఉండటంతో దిగుబడి కొంత తగ్గినా లాభాలు రాకపోతాయా అనే ఆశతో రైతులు ఉన్నారు. ఎకరానికి రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షల వరకు మిర్చికి పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఇంత పెద్దఎత్తున ఖర్చుపెట్టి పంట పండించినా ఈ అకాల వర్షాలు రైతుల ఆశలను అడియాశలు చేశాయి. పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన శ్రీనివాసరెడ్డి 6 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశాడు. ఎకరాకు రెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టామని, అకాల వర్షాలతో కాయలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు సంఘం జిల్లా నాయకులు బండి శంకరయ్య మాట్లాడుతూ మిర్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతుల కష్టాలు నిరంతరం వెంటాడుతున్నాయన్నారు.

పర్చూరు ప్రాంతంలో కల్లాల్లో ఆరబోసిన మిరపకాయలు, తాలు కాయలు చూపుతున్న రైతు శ్రీనివాసరెడ్డి

జాతీయ పౌర సేవల దినోత్సవం

ప్రభుత్వ ఉద్యోగులకు స్ఫూర్తి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి వారికి స్ఫూర్తిగా నిలిచేందుకు జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని కలెక్టర్ పి రంజిత్ బాషా వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ పబ్లిక్ సర్వీస్ విభాగాలలో నిమగ్నమైఉన్న అధికారుల పనిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న దినిని పాటిస్తారన్నారు. పౌర సేవకులు దేశం యొక్క పరిపాలనా యంత్రాంగాన్ని సమిష్టిగా మరియు పౌరులకు

జాతీయ పౌర సేవల దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ జేడి అబ్దుల్ సత్తార్‌ని సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

సేవ చేయాలనే అంకితభావంతో నడపాలనేది కూడా ఈ రోజు ప్రధాన అంశమన్నారు. మనకు తెలిసినట్లుగా సివిల్ సర్వీస్ అనేది దేశ ప్రభుత్వం యొక్క ప్రజా పరిపాలనకు బాధ్యత వహించే సేవ అన్నారు. 16వ నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే సందర్భంగా సభ్యులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్యశాఖ జెడి సురేష్, పౌర సరఫరాల శాఖ అధికారులు విలియమ్స్, శ్రీలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ముస్లిములకు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-రేపల్లె

రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిములకు ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిములకు భారీఎత్తున ఇఫ్తార్ విందును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిములతో కలిసి పవిత్ర రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముస్లిములు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి, జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, నాయకుడు సిహెచ్ మణిలాల్, సర్పంచి ముత్తిరెడ్డి జయరామయ్య, ముస్లిం మతపెద్దలు, ముస్లిం ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర నాయకురాలు డి రమాదేవి

పిట్టలవానిపాలెం: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లింలకు చందోలు గ్రామంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు నిజాం ఆధ్వర్యంలో శుక్రవారం తోఫా అందజేశారు. ఈ సందర్భంగా నిజాం మాట్లాడుతూ వ్యాపారాలలో క్షణం తీరిక లేకుండా ఉన్నా తృప్తి కలగక ప్రజా సేవ చేయాలని దృఢ సంకల్పంతో గ్రామంలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేయాలని అనుకున్నట్లు తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని సేవ కార్యక్రమాలు ప్రారంభించామని అన్నారు. గతంలో ఎందరికో ఉచిత విద్యను అందించిన తన తండ్రి ఆశయాలను తాను పుణికిపుచ్చుకున్నట్లు తెలిపారు. గన్ పంతులుగా పిలవబడే తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా పేదలకు సాయం చేయాలని ఒక ప్రణాళిక రూపొందించుకున్నానని అన్నారు. దీనిలో భాగంగానే ఇఫ్తార్ విందు రోజు రాష్ట్ర స్థాయిలో ఉన్న నాయకులను చందోలు గ్రామానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వారు ఇచ్చిన అమూల్య సలహాలు, సహాయంతో తన సోదరుల సహకారంతో సుమారు 400 మందికి తోఫా అందిస్తున్నానని అన్నారు. తన అభిమాన నాయకుడు చంద్రబాబు జన్మదిన సందర్భంగా ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామంలోని నాయకులను కలుపుకుంటూ గ్రామ సమస్యలపై దృష్టి సారించి తన పరిధిలో సమస్యలను పరిష్కరిస్తానన్నారు. పారదర్శక రాజకీయాలు చేసి పేదవాని అభివృద్ధికి సాయం చేయటమే తన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ పార్లమెంటరీ అధ్యక్షుడు ఖాసీం, మీరా తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం: ముస్లిములందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో అందుకు అవసరమైన సరుకులను కర్లపాలెం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా పంపిణీ చేస్తున్నామని ముస్లిం కమిటీ ప్రెసిడెంట్ నయుముల్లా అన్నారు. శనివారం జరగనున్న రంజాన్ పండుగను పురస్కరించుకొని కర్లపాలెంలో ఉన్న 40 మంది నిరుపేదలకు రంజాన్ తోఫా అందజేసినట్లు తెలిపారు. ఈ రంజాన్ తోఫాలో బియ్యం, నూనె, కారం, అల్లం, చిన్న ఉల్లిపాయలు, పెద్ద ఉల్లిపాయలు, సగ్గుబియ్యం, జీడిపప్పు, కిస్మిస్ తదితర సరుకులు ఉన్నట్లు తెలిపారు. అల్లా దయతో దాతల సహకారంతో నిరుపేదలకు పేదలకు రంజాన్ తోఫా అందించడం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్ (ముఫ్తీ), మహెబూబ్‌అలీ, బాషా, ముస్లిములు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములకు గొట్టిపాటి శుభాకాంక్షలు

అద్దంకి: రంజాన్ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మత సామరస్యానికి, పరస్పర సదవగాహనకు ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిములంతా నెల రోజులు కఠోరవ్రతం పాటించారని, వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు రంజాన్ అన్నారు. ఈ మాసం వాతావరణం అంతా పుణ్య కార్యం, దైవభీతి అనే సుగుణాలతో నిండిఉంద న్నారు. అల్లాహ్ దీవెనలతో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పేదలకు తోఫా అందిస్తున్న నిజాం, మీరా

కర్లపాలెంలో రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ముస్లిం కమిటీ

అబ్రార్ సేవలు మరువలేం: వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం సెల్ అధ్యక్షులు షేక్ అబ్రార్ పార్టీకి చేసిన సేవలు మరువలేమని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. శుక్రవారం బాపట్ల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. అబ్రార్ ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. పార్టీకి ఆయన లేనిలోటు తీరనిదని విచారం వ్యక్తం చేశారు. అబ్రార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు సలగల రాజశేఖర్ బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వల్లం సరోజినీ, జిట్టా ప్రమీల రాణి, విన్నకోట వీరయ్య నాయుడు, ఫరీద్ మస్తాన్, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్రార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నరేంద్రవర్మ, టిడిపి నాయకులు

రంజాన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రంజాన్ పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ పి రంజిత్‌బాషా, జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ముస్లిములంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.

సాంస్కృతిక విలువలు పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

నేటి గ్లోబలైజేషన్ యుగంలో అన్ని రంగాల్లో విలువల సంక్షోభం ఏర్పడిందని బాపట్ల ఎంఈఓ ఎస్ నిరంజన్ అన్నారు. నాటి విలువలు పెంపొందించుకోవాలని, సాంస్కృతిక, సామాజిక, మానవీయ సమాజం ఏర్పడాలని అన్నారు. ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో 23న గుంటూరులో 12వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, ఆ మహాసభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. శుక్రవారం బాపట్ల ఎంఈఓ ఆఫీస్ వద్ద మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ వర్క్‌షాప్ గుంటూరులోని రాజీవ్ గాంధీ కాలనీ, వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర్లురెడ్డి, సత్యనారాయణ, ఉప్పుటూరి నాగేశ్వరరావు, స్వర్ణ చంద్రశేఖరరావు, కే శ్రీదేవి ఎస్ రవికిరణ్, పి అనిల్ కుమార్, ఎన్ నాగరాజు, వి పద్మజ, లలిత కుమారి, బి ఇందిరా, పి జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈఏపి సెట్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ రంగాల్లో మోడల్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య తెలిపారు. శుక్రవారం బాపట్ల విజిఆర్‌ఎం జూనియర్ కళాశాలలో మోడల్ టెస్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్‌ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు మనోజ్‌కుమార్, ఆర్య మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్‌ఎఫ్ఐ అధ్యయనం, పోరాటం నినాదంతో దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదుగుతోందన్నారు. విద్యార్థులను చైతన్యవంతులను చేస్తూ వారు చదువుల్లో మరింతగా రాణించేలా తోడ్పాటునందిస్తోందని అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 24 నుంచి 30 వరకు మోడల్ పరీక్షలు చీరాల సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నత ఆశయంతో వివిధ రంగాలలో ఇంజనీరింగ్ విద్య అభ్యసించాలని సిద్ధమవుతున్న విద్యార్థులకు అనుభవజ్ఞులైన చుక్కా రామయ్య ఐఐటీ అకాడమీ నుంచి సబ్జెక్టుల్లో నిష్ణాతులైన అధ్యాపకులు తయారు చేసిన మోడల్ పేపర్‌తో ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని బాపట్ల జిల్లా విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ పరీక్షకు రిజిస్ట్రేషన్ కోసం విద్యార్థులు చదువుకుంటున్న కళాశాలలో గాని, ఎస్‌ఎఫ్ఐ కార్యాలయంలో గాని, ఈ మొబైల్ నెంబర్ల 8121111513, 9490987646లో గాని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో విజయరాం కళాశాల డైరెక్టర్ గిరిధర్, ఎస్‌ఎఫ్ఐ విద్యార్థులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి ధరణి కుమార్ సస్పెన్షన్

ప్రజాశక్తి-రేపల్లె

తెలుగుదేశం పార్టీ నుంచి దండమూడి ధరణి కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. రేపల్లె పట్టణ 14వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అన్నె రామకృష్ణ హత్య కేసులో దండమూడి ధరణి కుమార్ పాత్ర ఉన్నట్లు పోలీసులు ధృవీకరించిన నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సాగనంపి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలకు నిరసనగా వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న ఒంగోలులో నిర్వహిస్తున్న నియోజక వర్గ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక 48,49 డివిజన్ల లోని 60 అడుగుల రోడ్డు, బాలకృష్ణాపురం, కరవది బజార్, దిబ్బల రోడ్డు, సత్యనారాయణ పురంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.రమేష్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందమన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14 నుంచి 30 వరకూ వామపక్షాలైన సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 27న ఒంగోలులో నిర్వహిస్తున్న నియోజక వర్గ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు జి.భీష్మాచారి,వి. మాలకొండయ్య, జి.ఆదిలక్ష్మి, పి. సుబ్బారావు, ఎం. శ్రీనివాసులు, వీరయ్య పాల్గొన్నారు. **మార్కాపురం రూరల్ :** ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాని సాగ నంపాలని సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక గడియార సెంటర్, దోర్నాల బస్టాండ్ సెంటర్, కంభం సెంటర్, పులసుబ్బయ్య కాలనీ సెంటర్లో ప్రచారం నిర్వహించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ కార్యదర్శులు డి సోమయ్య, అందే నాసరయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు రాయితీలను ఇస్తుం దన్నారు. ప్రజా భేరి కార్యక్రమంలో భాగంగా ఈనెల 25న వామపక్షాల ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డికెఎం. రఫీ సిపిఐ నాయకులు షేక్ కాసిం, సిపిఎం పట్టణ నాయకులు పి.రూబెన్, జవాజి రాజు, కట్ల సుబ్బారావు, విక్టర్ తదితరులు పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** ప్రజా వ్యతిరేక విధానాలు అలంబిస్తున్న మోడీ ప్రభుత్వాని సాగనంపి, దేశాన్ని కాపాడుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి తెలిపారు. మండల పరిధిలోని హెచ్ఎం పాడు, వేములపాడు, నందనవనం, తురకపల్లి, తిమ్మారెడ్డిపల్లి, ముప్పాల్లపాడు, హాజీపురం, దొడ్డిచింతల, కిష్టంపల్లి గ్రామాల్లో ప్రచార భేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జిపి.రామారావు, రైతు సంఘం జిల్లా నాయకుడు గుజ్జుల బాలిరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టా సుబ్బారావు, రమణయ్య, రాచూటి రామయ్య, సిద్దయ్య, వెంకటయ్య, జకరయ్య, రాజ్యం, వీరబ్రహ్మం, బ్రహ్మం పాల్గొన్నారు. **కొత్తపట్నం :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 27న ఒంగోలులో నిర్వహిస్తున్న నియోజక వర్గ స్థాయి సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జివి.కొండారెడ్డి కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో పి. ప్రకాశం అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజావ్యతిరేక నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.స్వామి రెడ్డి, నాయకులు పి. కష్ట, భాగ్యలక్ష్మి, టి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు **దర్శి :** దర్శిలో ఈనెల 28న నిర్వహిస్తున్న బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం కార్యదర్శి తాండవ రంగారావు, సిపిఐ దర్శి నియోజ కవర్గ సహాయ కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు కోరారు. ప్రచారభేరి కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి దేశసంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఉప్పునారాయణ, జూపల్లి కోటేశ్వరరావు, కరుణానిధి, నాగేశ్వరరావు, ఆటోకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మార్కాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

దర్శిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తపట్నంలో మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

వెంకయ్య సేవలు అజరామరం

నేడు ఒంగోలులో సంస్మరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర ప్రజలకు పరిచయం అక్కర లేని పేరు ఐనాబత్తిని వెంకయ్య. ఓ వైపు ఆటోమొబైల్ రంగం, మరో వైపు సామిల్లు ద్వారా 100 కుటుంబాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాయం అందించిన మహోన్నత వ్యక్తి. ఆయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని కుటుంబ సభ్యులు వివిధ వ్యాపారాలలో రాణిస్తున్నారు. ఐనాబత్తిని వెంకయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు. నేడు ఆయన సంస్మరణ సభ శనివారం నిర్వహిస్తున్న సందర్భంగా జీవితంలో ఆయన సాధించిన పురోగతి, కల్పించిన ఉపాధి అవకాశాలను మననం చేసుకోవటం ఎంతైనా అవసరం.

ఐనాబత్తిని వెంకయ్య తన ఉన్నత వ్యక్తిత్వం, దాతృత్వం ద్వారా ప్రజల మన్ననలు చూరగొన్నారు. ఆయన తండ్రి డాక్టర్ ఐనాబత్తిని వెంకటేశ్వర్లు వైద్యుడిగా పేద ప్రజలకు సేవలందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకున్న ఐనాబత్తిని వెంకయ్య మోటార్ రంగంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. తనకు ఉన్న 6 లారీల ద్వారా ట్రాన్స్‌పోర్ట్ రంగంలో ఉపాధిని కల్పించారు. ఒంగోలు నగరంలో సామిల్లును ఏర్పాటు చేసి సుమారు 100 కుటుంబాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు.



వెంకయ్య (ఫైల్)

ఎప్పుడు నవ్వుతూ ఉండే వెంకయ్యకు కర్నూలు రోడ్డులోని స్థలమంటే ఎంతో మక్కువ. ఎక్కువ కాలంలో ఇక్కడే గడిపేవారు. ఒంగోలు నగరంలో గన్ లైసెన్స్ ఉన్న కొద్ది మందిలో ఐనాబత్తిని వెంకయ్య ఒకరు కావటం గమనార్హం. ప్రస్తుతం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఎదురూగా ఉన్న స్థలంలో త్రిపుర కాంప్లెక్స్ నిర్మించారు. ఈ కాంప్లెక్స్‌లోని ఫోరమ్‌లో లభించే బ్రాండెడ్ వస్తువులకు మంచి ఆదరణ లభిస్తోంది. ఆయన కుమారుడు ఐనాబత్తిని గోపీకృష్ణ ట్విన్స్ పేరిట బ్రాండెడ్ డ్రెస్సెస్, యాక్సరీస్ షోరూమ్‌ను నిర్వహిస్తున్నారు.

కరోనా సమయంలో పేదలకు సేవలు

వెంకయ్య సూచనలతో ఆయన కుమారుడు, లాయర్ ఐనాబత్తిని గోపీకృష్ణ సుమారు 100 కుటుంబాలకు ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. త్రిపుర కాంప్లెక్స్‌లోని వివిధ షాపులలో పనిచేసే ఇత వర్కర్లు, నిరుపేదలకు కరోనా మొదటి, రెండు దశలలో నిత్యావసర వస్తువులను అందించి ఆదుకున్నారు. ఐనాబత్తిని వెంకయ్య సంస్మర సభ స్థానిక త్రిపురా కాంప్లెక్స్‌లోని తమ స్వగృహంలో శనివారం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

గృహ నిర్మాణాలు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

జగనన్న కాలనీ లేఅవుట్లలోని గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. గృహ నిర్మాణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బి. నిడమానూరు గ్రామంలోని జగనన్న కాలనీ లేఅవుట్ లోని నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు గృహ నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులు తక్షణమే పనులు ప్రారంభించాలన్నారు. లేకుంటే వారి ఇంటి పట్టాలను రద్దు చేస్తామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. అనంతరం గ్రామంలోని సచివా లయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం చదలవాడ సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పేరయ్య, డిఇ శ్రీనివాస ప్రసాద్ , మండల ప్రత్యేక అధికారి అంజలి, తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి, గృహనిర్మాణశాఖ రాష్ట్ర డైరెక్టర్ కె. విజయకుమార్, ఎఇ రాజేష్ పాల్గొన్నారు. **కొత్తపట్నం :** జగనన్న కాలనీ లేఅవుట్‌లో గృహనిర్మాణాల్లో జాప్యం పట్ల జేసీ శ్రీనివాసులు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కొత్తపట్నం గ్రామంలోని జగనన్న కాలనీ లేఅవుట్‌ను శుక్రవారం జేసీ సందర్శించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసుకోనేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీడీ పేరయ్య, విశాలాంగుల శాఖ ఏడీ అర్చన, హౌసింగ్ డిఇ నారాయణ రెడ్డి, మండల ప్రత్యేక ఆఫీసర్ రమణారావు, ఎంపిడిఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

23న హనుమారెడ్డి జయంతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఈనెల 23న ప్రముఖకవి, సీనియర్ న్యాయవాది భీమనాథం హనుమారెడ్డి 82వ జయంతి నిర్వహిస్తున్నట్లు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డీన్ డి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రాజాపానగల్ రోడ్డులోని జిల్లా రచ యితల సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రముఖ అభ్యుదయ కవి, సాహితీ విమర్శకులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ సత్యనారాయణకు భీమనాథం హనుమారెడ్డి స్మారక సాహిత్య పురస్కారం-2023 ను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. అవార్డులో 10వేల నగదును బహూకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని సుప్రసిద్ధ కవులు కవులకు కూడా హనుమారెడ్డి స్మారక ఆత్మీయ సాహిత్య పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అలానే జిల్లాలోని ప్రముఖ కవులతో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, విశిష్ట అతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం సభ్యులు మూడమంచు వెంకటేశ్వర్లు, పాలూరి శివప్రసాద్, న్యాయవాదులు జి.రవీంద్రారెడ్డి, సిహెచ్.సునీత పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

చీమకుర్తి : మండలంలో పలు అభివృద్ధి పనులు ఆమోదించినట్లు ఎంపిపి యద్ద నవూడి శ్రీనివాస రావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో మండల పరిషత్ నిధుల నుంచి 385 పనులకు రూ. 10.70 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. బీటీ రోడ్ల కింద మొదటి దశ 48 పనులు గాను రూ. 4.5 కోట్లు, రెండవ దశలో 60 పనులకు రూ. 5.7 కోట్లు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిడిఓ సీతారామయ్య, తహశీల్దారు మధు సూదన్‌రావు, ఎంఇఓ రవి, విద్యుత్ ఏఇ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

ఒకేసారి పన్ను చెల్లిస్తే

5శాతం రాయితీ : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను రెండు వాయిదాలు కలిపి ఒకేసారి చెల్లిస్తే వారికి 5శాతం పన్ను రాయితీ ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సెలవురోజుల్లో కూడా కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పన్నులు కట్టించుకుంటామని పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయం, సమీప సచివాలయాలు, ఆన్‌లైన్ నెట్ బ్యాంకింగ్, యుపిఐ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చని చెప్పారు. ప్రజలు 5శాతం పన్ను రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశం ఈనెల 30 వరకూ అందుబాటులో ఉంటుందన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగర పరిధిలోని 32వ డివిజన్ రాజీవ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో మాట్లాడారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా ..?లేదా..? అని ప్రజలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం సచివాలయాల ద్వారా ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అందిస్తోందన్నారు. ఎలాంటి అవినీతికీ తావు లేకుండా పథకాలను అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, స్థానిక కార్పొరేటర్ తాడి కృష్ణలత, కార్పొరేటర్లు ఈదర వెంటక సురేష్‌బాబు , యనమల నాగరాజు, గోపిరెడ్డి గోపాలరెడ్డి, వైసిపి నాయకులు కోసూరి శేఖర్, ఒగిరాల వెంకట్రావు, కఠారి శంకర్, పి.గోవర్ధన్‌రెడ్డి, తోటపల్లి సోమశేఖర్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఎఎంసి మాజీ ఛైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం, కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె మాల్యాద్రి, ఎసిపి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

రౌడీలమని చెప్పి బెదిరిస్తున్నారు

తాము రౌడీలమని, తాము చెప్పినట్లే...ఇక్కడ ఉండాలని పలువురు తమ కాలనీకి వచ్చి బెదిరిస్తున్నారని చెరువుకొమ్ముపాలెం సమీపంలోని అంబేద్కర్ కాలనీ నివాసితులు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేశారు. గడపగడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను వారు కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. తాము గత కొంతకాలంగా అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్నామని చెప్పారు. ఇటీవల కొంతమంది తమ కాలనీకి తరచూ వస్తున్నారని, తాము చెప్పినట్టు వినాలని, లేకపోతే ఇక్కడ నుంచి ఖాళీ చేయిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ విద్యుత్ మీటర్లు తొలగించేలా విద్యుత్తుశాఖ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని, విద్యుత్తు శాఖ అధికారులు కూడా మీటర్లు తీసేస్తామని చెబుతున్నారని వాపోయారు. రౌడీల బారి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు. కాలనీని సందర్శించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని బాలినేని శ్రీనివాసరెడ్డి వారికి హామీ ఇచ్చారు. **కొండపి :** పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని నెన్నూరుపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఓ పొగాకు బ్యారన్ వద్ద పచ్చాకు అల్లుతున్న కూలీలను కలిసి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ సర్పంచి మారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెన్నా సంజీవరాణి కష్టారెడ్డి, ప్రకతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన పొగాకు వేలం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో శుక్రవారంతో మూడవ రౌండ్ పొగాకు కొనుగోళ్లు ముగిసినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. మూడవ రౌండ్ పొగాకు కొనుగోళ్ల ముగిసేనాటికి 416 మిలియన్ల పొగాకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాని విలువ రూ.8.15 కోట్లు అని తెలిపారు. కిలో పొగాకు సరాసరి ధర కిలో రూ.196.11 పైసలు పలికినట్లు తెలిపారు. బ్రైట్ రకం పొగాకు కిలో సరాసరి ధర రూ.197.90, మీడియం రకం సరాసరి ధర రూ.193.54, లోగ్రేడు రకం సరాసరి ధర రూ.184.57 పలికిందన్నారు. శుక్రవారం వేలం కేంద్రానికి చిన్న వెంకన్న పాలెం, వెన్నూరు గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 1,033 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 974 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల 59 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.196.68 పైసలు పలికింది.

అక్రమ కట్టడాలు కూల్చివేత

దర్శి : దర్శి నగరపంచాయతీలోని కురిచేడు రోడ్‌లోని సర్వే నెంబరు 261/13లో గతంలో జర్నలిస్టులకు ప్లాట్లు మంజూరు చేశారు. ప్లాట్లలో కొంత భూమిని కమ్యూనిటీ అవసరాల కోసం కేటాయించారు. కమ్యూనిటీ అవసరాల కోసం కేటాయించిన స్థలంలో తమ్మిశెట్టి శ్రీను, తమ్మిశెట్టి ఏడుకొండలు అనే వారు అక్రమంగా గృహాలు నిర్మించారు. అక్రమ గృహ నిర్మాణాలపై తహశీల్దారు శ్రావణ్‌కుమార్ విచారించారు. ఆ స్థలంలో వారికి ఎలాంటి హక్కులు లేవని, అక్రమ కట్టాలు తొలగించాలని కమీషనర్ మహేష్‌కు, ఎస్ఐ రామక్రిష్ణకు సిఫారసు చేశారు. అందులో భాగంగా కమిషనర్ మహేష్ అక్రమ కట్టడాలను కూల్చేందుకు శుక్రవారం ప్రయత్నించారు. అక్రమంగా కట్టినవారు తాము శనివారం వాటిని తొలగిస్తామని తెలపడంతో అధికారులు వెనుదిరిగారు.

నందనవనంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని నందనవనం గ్రామంలో ఎంపిటిసి సూరిశెట్టి నారాయణస్వామి ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు రంజాన్ వేడుకలు

కనిగిరి : స్థానిక ఐకిడ్స్ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ సందాని,డైరక్టర్ రజియా,ప్రిన్సిపల్ షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మౌలానా, మహమ్మద్‌అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మైమూన్, జబీనా, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

భూసర్వేపై అధికారులతో సమీక్ష

మద్దిపాడు : భూముల రీసర్వేకు ప్రజలు సహకరించాలని తహశీల్దారు జి.రజనీ కుమారి తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో భూముల రీసర్వేపై సర్వేయర్లు, విఆర్‌ఒలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మండల పరిధిలోని గార్లపాడు గుళ్లాపల్లి, వెంకటేశ్వర నగర్, మల్లవరం గ్రామాలను రీ సర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. నిర్ధేశించిన సమయంలో రీసర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మీనా కుమారి, వెంకటేశ్వరరావు, ఆర్ఐ అనూష, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తహశీల్దారు సంజీవరావు

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు తెలిపారు. టంగుటూరు తహశీల్దారుగా సంజీవరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గావెల్, రేషన్ మాఫియా పై ప్రత్యేక దష్టి సారించి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఉప తహశీల్దారు కృష్ణమోహన్, గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సహాయకులు, కార్యాలయ సిబ్బంది హశీల్దార్ సంజీవరావును కలిసి అభినందనలు తెలియజేశారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సంజీవరావు

రూ.10 వేల నగదు అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

వైఎస్ఆర్ బీమాతో పేదలకు ధీమా అని మండల పరిధిలోని ఏరువారిపల్లి సర్పంచి డి. వెంకటయ్య తెలియజేశారు. ఏరువారిపల్లి పంచాయతీ పరిధిలోని గంగపాలెం గ్రామానికి చెందిన జి.తిరుపాలు (50) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం గురించి సమాచారం తెలుసుకున్న సర్పంచి డి. వెంకటయ్య తిరుపాలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10వేల నగదు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

కృషి పట్టుదలతో విజయాన్ని సాధించవచ్చని ప్రిన్సిపల్ రమణయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ వైస్ ఛైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, మహదేవయ్య తెలిపారు. ఎన్ఎంఎంఎస్, టాలెంట్ టెస్ట్‌లలో ప్రతిభను చాటిన విద్యార్థులు, ఉత్తమఫలితాలు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయులకు శుక్రవారం బహు మతులు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కనిగిరి మోడల్ స్కూల్‌ను అగ్రగామిగా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నరాజు, వెంకట్రావు, రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావుకు డాక్టర్ మాదాసి పరామర్శ

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన వైసిపి నాయకుడు నత్తల క్రాంతి కుమార్ తండ్రి నత్తల కోటేశ్వరరావు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. అందులో భాగంగా పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య శుక్రవారం నత్తల కోటేశ్వరరావును పరామర్శించారు. కోటేశ్వర రావు ఆరోగ్య పరిస్థితిపై ఆయన కుమారుడు నత్తల క్రాంతి, కుటుంబ సభ్యులతో డాక్టర్ వెంకయ్య చర్చించారు. కోటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని డాక్టర్ వెంకయ్య ఆకాంక్షించారు. కోటేశ్వరరావును పరామర్శించిన వారిలో తుమ్మ మస్తాన్ బాబు, మన్నం హరిబాబు, బొట్ల రామారావు, రమణారెడ్డి, దేవరపల్లి వరుణ్, బొడ్డు శ్రీను, కనమాల ధర్మేంద్ర, మోహన్, బొడ్డు వేణు, దండేల వినోద్, దావులూరి సునీల్, నత్తల హరిబాబు తదితరులు ఉన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గేటు ప్రారంభం

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇండోర్ సెటిల్ బ్యాట్మింటన్ కోర్టుకు ఉత్తరం వైపున ప్రజల సౌకర్యార్థం రోటరీ క్లబ్ సింగరాయకొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేటును రోటీ క్లబ్ అధ్యక్షుడు మాలె రంగారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కళాశాల ప్రాంగణానికి తూర్పు వైపునే ముఖద్వారం ఉందని, కళాశాల విద్యార్థులకు, ప్రజల సౌకర్యం కొరకు ఉత్తరం వైపున గేటు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గేటు నిర్మాణం, షటిల్ కోర్టు పునరుద్ధరణకు సహకరించిన నాగసూరి వెంకట సుబ్బారావును పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెట్టి సూర్య చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు, షటిల్ బ్యాడ్మింటన్‌క్రీడాకారులు పాల్గొన్నారు.

గేటును ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ఎడబ్ల్యు భూములను గుర్తించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కనిగిరి

ఆర్‌డిఒ కార్యాలయంలో అసైన్‌మెంట్ కమిటీ సమావేశం ఆర్‌డిఒ అజయ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ ఎడబ్ల్యు భూములను గుర్తించి పేద ఎస్‌సి,ఎస్‌టిలకు పంపిణీ చేయాలన్నారు. బడుగు,బలహీన వర్గాల వారి అభ్యున్నతికి సిఎం జగన్ మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని తెలిపారు. రికార్డుల లోని భూమికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి వ్యత్యాసం ఉందని వాటిని ప్రక్షాళన చేయాలని సూచించారు. సోమవారం నిర్వహిస్తున్న సమావేశానికి పూర్తి వివరాలతో హాజరు కావాలని రెవెన్యూ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వి. పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు

వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంటి కృష్ణబాబు

ప్రజాశక్తి-వేటపాలెం

గ్రామీణ ప్రాంతాలలో పటిష్టమైన వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంటి కృష్ణబాబు అన్నారు శుక్రవారం వేటపాలెం మండల పరిషత్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బండ్ల ఆదెమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కోటి 77 లక్షల రూపాయలతో ఈ భవనాన్ని నిర్మాణం చేపట్టినట్లు ఆయన ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించేందుకు నాడు నేడు కింద ఫస్ట్ ఫేజ్‌లో 150 రెండో విడతలో 88 ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా 233 నూతన భవనాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రతి మండలంలో రెండు ఆరోగ్య కేంద్రాలు ఉండేటట్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు దోహదపడతాయన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సచివాలయాలకు అనుసంధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా సచివాలయాలలో 40,000 రూపాయల వేతనంతో వైద్య సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అనుసంధానంగా పనిచేసే విధంగా మెరుగైన వైద్య విధానం ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. 105 రకాల మందులు 14 రకాలకు వ్యాధి నిర్ధారణలు 67 రకాల వైద్య పరికరాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో వైద్యాధికారులు నెలకు రెండుసార్లు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. బిపి, డయాబెటిస్, గర్భిణులకు ఇతర చిన్న చిన్న వ్యాధులకు అక్కడే సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పించేందుకు వీడియో కాలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. విలేజ్ క్లినిక్‌లను పటిష్ట పరచుకోవడం ద్వారా

వైద్యశాలను పరిశీలిస్తున్న ఎంటి కృష్ణబాబు, చిత్రంలో ఎమ్మెల్యే బలరాం

80 శాతం వ్యాధులకు అక్కడే పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. వీటన్నిటిని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. వేటపాలెంలో వందేళ్ల క్రితమే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎనిమిది ఎకరాల స్థలాన్ని అందించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థల దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, యువ నాయకుడు వెంకటేష్ బాబు, జెసి శ్యామకూరు శ్రీధర్, డిఎంఅండ్‌హెచ్‌ఓ విజయమ్మ, ఆర్డీవో సరోజిని తహశీల్దారు గరిక మహేశ్వరి పంచాయతీరాజ్ డిఎస్ శేషయ్య ఆర్అండ్‌బి డిఇ నరసింహులు, ఎంపీడీవో ఎంవిఎస్ శర్మ, చీరాల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ శేష్ కుమార్, స్థానిక పిహెచ్‌సి వైద్యులు మేడ ప్రభాకర్‌రావు, బి బాలరాజు, జిల్లా ఎన్జీవో నాయకులు చింత శేషు బాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి పిడి కే ఉమా, ఏపిఎం బి శ్రీనివాసరావు, ఏపీఓ వి సుధారాణి, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, చీరాల డిఎల్పిఓ కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్చూరు: అందరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు పేర్కొన్నారు. పర్చూరు మండలం కొత్తపాలెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆయన స్వయంగా మాట్లాడారు. ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ గురించి వివరించారు. ప్రతి గ్రామంలోను నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నారని వివరించారు. గర్భిణులను, బాలింతలను నిత్యం పరీక్ష చేసి తగిన పౌష్టికాహారం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. దగ్గరలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు ఇస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకున్నారు. చెరుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు చేయించారు. పాఠశాలలో ఇచ్చే చిక్కీలు తినాలని సూచించారు. పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణపై ఆరా తీశారు. ఆయన వెంట ఆర్‌డిఓ రవీందర్, డివైఇఓ డి వెంకటేశ్వర్లు, పర్చూరు తహశీల్దారు కె నెహ్రూబాబు, మండల విద్యాశాఖాధికారి డి నాగేశ్వరరావు, వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరుకూరులో రక్త పరీక్షలు చేయించుకుంటున్న కృష్ణబాబు

23న ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి-రేపల్లె

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థ రేపల్లెలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈ నెల 23వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గిరికుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఇప్పటికే హాల్‌టికెట్లు మంజూరు చేశామన్నారు. 5వ తరగతి ప్రవేశానికి 23వ తేదీ ఉదయం 10 గంటలకు, ఇంటర్మీడియట్ ప్రవేశానికి అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు.

జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

సాగునీటి కాలువ పనులు పూర్తి చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే సాగునీటి కాలువ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట కాలువలను అభివృద్ధి పనులు చేయడానికి రూ.23 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలో కాలువల అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఆయన చెప్పారు. రైతులు పండించిన శనగలు, కందులను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో రైతులు పండించిన పంటలకు ఆర్‌బికెల ద్వారా మద్దతు ధర కల్పిస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో రైతులు వేసిన పంటలకు ఇ క్రాప్ నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన ఇ క్రాప్ నమోదును వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశు సంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్య శాఖ జెడి సురేష్, ఉద్యానవన శాఖ ఎడి జెన్నెమ్మ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పరిమితికి మించితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పంగులూరు: పరిమితికి మించి ఎక్కువమంది ప్రయాణికులను వాహనాలలో ఎక్కించుకొని ప్రయాణంచేసే వాహన దారుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని రేణింగవరం ఎస్ఐ కేకే తిరుపతిరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని పంగులూరు-ముప్పవరం గ్రామాల మధ్య అనేక ఆటోలను ఆయన పరిశీలించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలను నడిపే డ్రైవర్ల మీద కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పెండింగ్ ఈ చలానా ఉన్న వాహనదారులందరూ మరో వారం రోజుల్లో పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు.

వాహనాలను ఆపి పరిశీలిస్తున్న ఎస్ఐ

నిఘా నీడలో పర్చూరు: ఎస్‌పి

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రారంభించారు. నేరాల తగ్గుదలకు, నేరాల పరిశోధనకు సిసి కెమెరాల పాత్ర కీలకమైనదన్నారు. పర్చూరు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 32 సిసి కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక పరిస్థితుల్లో నేరాలు జరుగుతుంటే వాటిని నియంత్రించేందుకు పోలీసు శాఖ కూడా ఓ అడుగు ముందుకేసి పరిశీలన చేపడుతుందన్నారు. ఒక్కో కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. ప్రస్తుతం పర్చూరు ప్రాంతం సిసి కెమేరాల నిఘా నీడలో ఉందని అన్నారు. 30 రోజుల పాటు వీడియో నివిడి కలిగేలా అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇందుకు దాతల సహకారం మరువలేనిదన్నారు. పర్చూరు ఎస్ఐ చెంచు ప్రసాద్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అనంతరం సిసి కెమెరాల దాతను సత్కరించి ప్రశంశాపత్రాలు అందించారు. అనంతరం బొమ్మల సెంటర్‌లో పర్చూరు గంగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎస్పీ వకుల్ జిందాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ ఎ శ్రీనివాసరావు, మార్టూరు సిఐ షేక్ టి ఫిరోజ్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాసరావు, మార్టూరు ఎస్ఐ కమలాకర్, రోటరీ క్లబ్ ప్రతినిధులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, కోట శ్రీనివాసరావు, ఏవి కృష్ణారావు, కాసా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు పోలీస్ స్టేషన్‌లో సిసి కెమెరాల చిత్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

మాట్లాడుతున్న ఎంఇఒ కోటేశ్వరరావు

యాప్ ద్వారా డేటాను సేకరించాలి

ప్రజాశక్తి-సంతమాగులూరు

యాప్ ద్వారా పాఠశాల వసతుల వివరాల డేటాను సేకరించాలని మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు, సిఆర్‌పిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. శుక్రవారం మండల విద్యా వనరుల కార్యాలయంలో, మండలంలోని 54 పాఠశాలకు సంబంధించిన సీఆర్పీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్‌తో ఎంఈఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంతమాగులూరు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించినందున, ఖచ్చితమైన డేటాను యాప్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ వి గౌరీనాథ్ సామాజిక తనిఖీపై శిక్షణ ఇచ్చారు. సీఎంఓ బాపట్ల రజిని పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఇంటిలోని నీటిని వీధుల్లోకి వదలొద్దు

ప్రజాశక్తి-అద్దంకి

ప్రజలు ఇంటిలో వాడుకున్న వీధుల్లోకి వదలొద్దని ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు గ్రామప్రజలకు సూచించారు. శుక్రవారం కలవుకూరు హరిజన కాలనీలో ఆరోగ్య కార్యకర్తలు, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం మంచినీటి తొట్లను, పశువుల తొట్లను, నీటి విలువ చేసే పాత్రలను, మంచి నీటి గాబులను శుభ్రం చేసుకుని ఎండకు ఆరబెట్టాలని దీనివల్ల చెడు కలిగించే బ్యాక్టీరియా వైరస్లు పరాన్న జీవులు చనిపోతాయన్నారు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని, కాలువలలో చెత్త వరిగడ్డి, ప్లాస్టిక్ సామగ్రి వేయకూడదని ప్రజలకు సూచించారు. దోమల వృద్ధికి దారితీసే వస్తువులను శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఇంటిముందు పాచితో నీరు నిల్వ గాబులను గుర్తించి వాటిని దొర్లించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరాలపై సర్వే నిర్వహించామని అన్నారు. శరీరం అధిక వేడితో ఉన్న వారిని గుర్తించి ముగ్గురికి రాపిడ్ టెస్ట్ ద్వారా మలేరియా పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారితో పాటుగా ఆరోగ్య కార్యకర్త పి పద్మావతి, సచివాలయ కమ్యూనిటీ హెల్త్ అధికారి పి అశోక్, ఆశాలు పాల్గొన్నారు.

శిక్షణ ఇస్తున్న ప్రధానోపాధ్యాయులు జయకుమార్

సోషల్ ఆడిట్‌పై శిక్షణ

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం: పిట్టలవారిపాలెం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం సోషల్ ఆడిట్ అనే అంశంపై సిఆర్‌పిలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్, మంతెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకుమార్ ఈ శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంకటేశ్వర్రావు, ఉపాధ్యాయుడు ఫైజుల్లా, సిఆర్‌పిలు ముసలయ్య, కమల, స్రవంతి పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది మేమే..

మీ అంతు చూస్తా..

మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

- నా మీద దాడికి మంత్రి సురేష్ ప్రయత్నించాడు
- గెలిచిన ఏడాదికే వెలుగొండను పూర్తి చేస్తా
- అసైన్డ్ భూములపై ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తా
- గిరిజనులపై అక్రమ కేసులు రద్దు చేస్తా
- వైపాలెం బహిరంగ సభలో చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

'నా మీద దాడికి మంత్రి సురేష్ ప్రయత్నించాడు. వైసిపి నాయకులకు, కార్యకర్తలకు జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నా.. అధికారంలోకి వచ్చేది మేమే.. మీ అంతు చూస్తా..' అని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు వైసిపి శ్రేణులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.' కార్యక్రమంలో భాగంగా ఆయన యర్రగొండపాలెం వచ్చారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు రోడ్డు షో నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు, మహిళలు నీరాజనాలు పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన చైతన్యం రథంపై నుంచే మాట్లాడారు. వర్షం పడుతున్నప్పటికి కొంతసేపు గొడుగు కింద నిలబడే మాట్లాడారు. చైతన్య రథంపై నియోకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఒక వైపు, టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ మన్నె రవీంద్ర మరో వైపు నిల్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గెలిచిన ఏడాదిలోనే వెలుగొండను పూర్తి చేస్తానన్నారు. తాను అధికారంలో ఉండి ఉంటే పోలవరం, వెలుగొండ ప్రాజెక్టులను పూర్తి చేసే వాడినని పేర్కొన్నారు. టి-5 కెనాల్‌కు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసింది టిడిపి ప్రభుత్వంలోనేనన్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు ఎక్కువయ్యాయన్నారు. దేశానికి 80 శాతం గంజాయి మన రాష్ట్రం నుంచే సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. ఐటిడిఏ కింద తమ ప్రభుత్వంలో రూ.33 కోట్లు మంజూరు చేస్తే ఆ డబ్బును ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే గిరిజనులపై ఉన్న అక్రమ కేసులు రద్దు చేస్తానని వివరించారు. ఎండూరివారిపాలెం, గణపవరం, పుల్లలచెరువు గ్రామాల్లోని అసైన్డ్ భూములపై ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. దోర్నాల మండలంలో 205 ఎకరాలు, పెద్దారవీడు మండలంలో 230 ఎకరాలు, పుల్లలచెరువు మండలో 289 ఎకరాల అసైన్డ్ భూములను మంత్రి సురేష్ అనుచరులు ఆక్రమించుకున్నారని చెప్పారు. వీటిపై కూడా ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి అసలైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తానని తెలిపారు. యర్రగొండపాలెం-పుల్లలచెరువు, యర్రగొండపాలెం-త్రిపురాంతకం రోడ్లను డబుల్ రోడ్లుగా నిర్మిస్తానని మంత్రి సురేష్ ఇచ్చిన హామీని విస్మరించారని ఆరోపించారు. తాను అధికారంలోకి రాగానే వాటిని నిర్మిస్తానని చెప్పారు. పుల్లలచెరువులో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.

చంద్రబాబు సభకు ట్రాక్టర్‌పై వస్తున్న మహిళలు

మార్కాపురంను జిల్లాగా ఏర్పాటు చేస్తా..

పశ్చిమ ప్రాంతం బాగా వెనుకబడి ఉందని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు అర్థం చేసుకున్నానని చెప్పారు. నూతన జిల్లాల ఏర్పాటులో మార్కాపురం ప్రాంతానికి అన్యాయం జరిగిందన్నారు. తాను అధికారంలోకి రాగానే పశ్చిమ ప్రాంత చిరకాల కోరికగా నిలిచిన మార్కాపురాన్ని నూతన జిల్లాగా ఏర్పాటు చేస్తాన న్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రతి ఇంటికీ తాగునీరు..

ప్రతి ఇంటికి తాగునీరు అందించే బాధ్యత తనదేనని చంద్రబాబు చెప్పారు. కృష్ణా జలాలను రప్పించి ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తానని హర్ష ధ్వానాల మధ్య తెలిపారు. ఇళ్ల స్థలాల పంపిణీలో కూడా రూ.15 కోట్లు లంచాలు మింగిన నేతలు వీరని ఆరోపించారు. స్వర్గీయ వేగినాటి కోటయ్య పేరు తీసేసి పంచాయతీ కాంప్లెక్స్‌కు డాక్టర్ వైఎస్సార్ పేరు పెట్టారన్నారు. వేగినాటి కోటయ్య ఎన్నో విలువలు కలిగిన వ్యక్తి, ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి అని చెప్పారు. అలాంటి వ్యక్తి పేరు తొలగించడం మంచిది కాదన్నారు. తాను అధికారంలోకి రాగానే తిరిగి వేగినాటి కోటయ్య పేరు పెడతానని చెప్పారు.

ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబే..

యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబే అని చంద్రబాబునాయుడు ప్రజల హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో ఆదిములపు సురేష్‌కి పోటీ చేసే దమ్ముందా.? అని సవాలు విసిరారు. వచ్చే ఎన్నికల్లో సురేష్‌ను ఇంటికి పంపిస్తానన్నారు. జగన్‌ను వదిలించుకుంటే తప్ప ఈ రాష్ట్రానికి భవిష్యత్తు లేదన్నారు.

నా ముందు కుప్పిగంతులు వేయొద్దు

'వైసీపీ పరిపాలనలో రౌడీలు రోడ్డు మీదకు వస్తున్నారు. నా ముందు కుప్పిగంతులు వేయవద్దు' అని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసిపి శ్రేణులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నిరుపేదకూ టీడీపీ జెండా అండగా ఉంటుందన్నారు. పేదవాళ్లను కోటీశ్వరులను చేసేందుకు ఏయే మార్గాలున్నాయో అన్నిటినీ అన్వేషిస్తా చెప్పారు. సంపద సష్టించడమే కాదని... దాన్ని పేదవాళ్లకు చేర్చాల్సిన బాధ్యత కూడా మనదేనన్నారు. జగన్ అవినీతితో డబ్బు సంపాదిస్తే.. కష్టపడి మనం రూ.కోట్లు సంపాదించలేమా.? అని పేర్కొన్నారు. జనం రుణం తీర్చుకోవాలనుకుంటున్నానని వివరించారు. ఇక వైసీపీ పనైపోయిందని ఎద్దేవా చేశారు. దాన్ని ఎవ్వరూ కాపాడలేరని చెప్పారు. వైసీపీకి ఇవే చివరి ఎన్నికలన్నారు. ముద్దులు పెట్టారు..తల నిమిరాడు..ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు అని ఆరోపించారు. చేతగాని పాలనలో చిన్న గాలికే కరెంటు పోయిందన్నారు. నాసిరకం మద్యంతో పేదల జీవితాలతో ఆడుకుంటున్నాడని చెప్పారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని జగన్ అన్నారు. మూలాలు లేని ఆదిమూలపు మార్కాపురం కేంద్రంగా జిల్లా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోందన్నారు. జగన్ కోర్టులకు కూడా ఒక సవాల్‌గా మారాడన్నారు. ప్రకాశం జిల్లాకు కష్ణా జలాలు తీసుకొచ్చే బాధ్యత తనదేనన్నారు.

వర్షంలో తడిసిన కందుల, దామచర్ల, గొట్టిపాటి

మార్చిలో వైద్య కళాశాల ప్రారంభం

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'బాపట్ల జిల్లా కేంద్రంలో మంజూరైన వైద్య కళాశాలకు స్థలం సమస్య రావడంతో నిర్మాణ పనులలో ఆలస్యమైంది. ప్రస్తుతం శరవేగంగా కళాశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రానున్న సంవత్సరంలో మార్చి నాటికి ఆ భవనంలో వైద్య సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎమ్.టి. కృష్ణబాబు చెప్పారు. బాపట్ల జిల్లాకు తొలిసారి వచ్చిన ఆయన క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం పర్చూరు మండలం, చెరుకూరు గ్రామానికి చేరుకొని ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వైద్యసేవలు అందుతున్న తీరును అడిగి తెలుసు కున్నారు. అనంతరం బాపట్లలో చేపట్టిన వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బాపట్లలోని ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాల పరిసరాలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో నర్సుల కొరత సమస్య పరిష్కరించడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని కృష్ణబాబు చెప్పారు. ఏ వైద్యశాలలో ఖాళీ ఉద్యోగాలు ఉన్నాయో వాటిని గుర్తించి త్వరలో భర్తీ చేస్తామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలల్లో నర్సుల కొరత ఉందన్నారు. ఏ.ఎన్.ఎమ్.లుగా పనిచేస్తున్న 2,300 మంది నర్సులు శిక్షణ పొందుతున్నారని చెప్పారు. శిక్షణ పూర్తికాగానే జి.ఎన్.ఎమ్. పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో అన్ని జిల్లాలలో ఆకస్మిక పరిశీలన, తనిఖీలు చేపడుతున్నామన్నారు. వైద్యరంగంలో సమస్యలన్నీ త్వరలో పరిష్కారం కానున్నాయని తెలిపారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార్థ ఉన్నారు.

పేషెంట్లతో మాట్లాడుతున్న ఎంటి కృష్ణబాబు

రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-రేపల్లె

మన రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని, ప్రత్యేక హెూదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ.. ఇవన్నీ పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలని, వీటిలో ఏ ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి విమర్శించారు. రేపల్లె బస్టాండ్ సెంటర్ నుంచి సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. రేపల్లె నెహ్రూ బొమ్మ సెంటర్‌లో రమాదేవి, సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ జెల్లీ వెల్సన్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రజలు ప్రశ్నించకుండా, ఐక్యం కాకుండా చేయడానికి ఎక్కడికక్కడ మతకలహాలు, వివాదాలను మోడీ ప్రభుత్వం రేపుతోందన్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తనీరు. సింగరకొండ, సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, సిపిఐ రేపల్లె ఏరియా కార్య దర్శి జి.బాలాజీ, నాయకులు కె.ఆశీర్వాదం, శ్రీనివాసరావు, కిషోర్, మావో పాల్గొన్నారు.

తప్పు చేస్తే.. తమ్ముడినైనా జైలుకు పంపిస్తా..

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తీవ్రంగా ఖండించారు. తప్పు చేస్తే తమ్ముడినైనా జైలుకు పంపిస్తానన్నారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కుందురు నాగార్జున రెడ్డి మాట్లాడారు. వచ్చే అక్టోబర్‌లో వెలుగొండను ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా చేస్తామని చంద్రబాబు చెబుతున్నారని,... ఇప్పటికే జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అదనపు జిల్లాల అవకాశం ఉంటే తప్పక ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. అదనంగా జిల్లాల సంఖ్య పెరిగిందంటే.. మొదటగా మార్కాపురం జిల్లా అవుతుందని చెప్పారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న మీరు ఎంతో మందికి స్క్రిప్ట్ ఇచ్చి ఉంటారని, కానీ మార్కాపురంలో మాత్రం మీ పార్టీ నాయకుడు ఇచ్చిన అబద్ధపు స్క్రిప్ట్ చదవాల్సిన దుస్థితి మీకు ఏర్పడిందన్నారు. నా తమ్ముడు కష్ణమోహన్‌రెడ్డి భూకబాలకు పాల్పడ్డారని ఆరోపించారని, మీకు చేతనైతే ఇక్కడే ఉన్నారు కాబట్టి సబ్-కలెక్టర్ కార్యాలయానికి రావాలని, ఇద్దరం కలిసి విచారిద్దామని, నా తమ్ముడు తప్పు చేసినట్లు నిరూపిస్తే జైలుకు పంపడానికి నేను సిద్ధమని.. చెప్పారు. నిజానిజాలు తెలుసుకోకుండా ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడటం పద్ధతి కాదని హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, వైసిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషేర్ అలిబేగ్, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అబిదా ఖాశిం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.